ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

గురువారం 26-06-2025 పేజీలు : 8

వరంగల్, జూన్ 25 : హైకోర్టు ఆదేశించడంతో స్థానిక సంస్థ ల ఎన్నికలు రానున్న మూడునెలల్లో నిర్వహిస్తారనే స్పష్టత వచ్చింది. గ్రామపంచాయతీ ఎన్నికలు సెప్టెంబరు 30లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించడంతో నిర్వహణ అనివార్యత ఏర్పడింది. దీంతో ఇంతకాలం పల్లెల్లో పోటీకి తహతహలాడుతున్న నేతలు సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుండగా, పంచాయతీలతోపాటే పరిషత్ ఎన్నికలూ నిర్వహించే యోచనలో ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామ ని హామీ ఇవ్వడంతో, దాన్ని తక్షణం అమలు చేశాకే ఎన్నికలకు వెళ్లాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లను ఎలా ఖరారు చే యాలనే అంశంపై ప్రభుత్వం కసరత్తు చేస్తుండటంతో ఎన్నికలు వాయిదా పడుతూ వచ్చాయి. తాజాగా, హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో పంచాయతీలకు తప్పనిసరిగా సెప్టెంబరు నెలాఖరులోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మం డల, జిల్లా పరిషత్‌లకు సైతం వీటితో పాటే ఎన్నికలు నిర్వహిస్తారని రాజకీయ, అధికారవర్గాలు పేర్కొంటున్నా యి. ఈ ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే అధికారయంత్రాంగం ప్రాథమిక ఏర్పాట్లన్నింటినీ పూర్తిచేసింది. దీంతో ప్రభుత్వం ఎప్పుడు గ్రీన్‌సిగ్నల్ ఇస్తే అప్పుడు షెడ్యూల్ జారీచేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.




- మూడు నెలల్లో స్థానిక సమరం - సెప్టెంబరు 30లోగా నిర్వహించాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం - ఇప్పటికే సన్నాహాలు చేస్తున్న ప్రభుత్వం
పాలకవర్గాలు లేకపోవడంతో గాడితప్పిన స్థానిక పాలన - ఎన్నికలు వస్తే సత్తా చాటేందుకు నాయకుల తహతహ - పంచాయతీలతో పాటే పరిషత్‌లకూ ఎన్నికలు

## స్వచ్ఛ భారత్ గ్రామీణలో ఉత్తమ ర్యాంకు సాధించాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద







స్టేషన్ ఘనపూర్, జూన్ 25 ( ప్రజాజ్యోతి) :- స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని గిరిజన హాస్టల్ డార్మిటరీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మిగతా 3లో...

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం : ఎమ్మెల్యే కడియం

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-సూరం సుధాకర్ రెడ్డి.**



**బయ్యారంజూన్ 25. ప్రజా జ్యోతిః**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని బయ్యారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి అన్నారు. రైతు భరోసా పేరుతో రైతులకు అందించే పెట్టుబడి సాయాన్ని ఎకరానికి ఏడాదికి 12,000 చొప్పున అందించే లక్ష్యంతో ప్రస్తుత వానకాలం సీజన్ కు వ్యవసాయ భూములపై ఎలాంటి నిర్దిష్ట గరిష్ట పరిమితి లేకుండా తొమ్మిది రోజుల్లోనే 9,000 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాలో జమ చేసినందుకు సియం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని,రైతులకు క్వింటకు 500 బోనస్, అదే విధంగా రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడంతో పాటు భూభారతి చట్టం (ఆర్ఓఆర్ 2025) చట్టం అమలులో భాగంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించిందన్నారు.

## ఉప్పరపల్లి వైన్స్ షాప్ ను తరలించాలని గ్రామస్తుల ఆగ్రహం

**యువత చెడిపోవడానికి వైన్స్ షాప్ ఏ కారణం అంటున్న గ్రామస్తులు.**

**చెన్నారావుపేట జూన్25( ప్రజా జ్యోతి)ః** చెన్నారావుపేటమండలంఉప్పరపల్లిగ్రామంలోనిబంధనలకువిరుద్ధంగావైన్ షాప్ఉండడంవల్లగ్రామయువతచెడు అలవాట్లకు,మద్యానికి బానిసలై బలైపోతున్నారని గ్రామంలోని పలు సంఘాల, రాజకీయ నాయకులు యువకులు, ఉద్యోగులు వ్యాపారవేత్తలు, వ్యవసాయదారులు గ్రామ పెద్దలు ఆరోపిస్తున్నారు.. తక్షణమే ఈ వైన్ షాపును తరలించాలని లేనిచో ఆందోళనకైనా వెనకాడబోమని పలు సందర్భాల్లో ఈ విషయంపై చర్చించడం జరిగిందని అంటున్నారు. ఇటీవల కాలంలోనే యువత మద్యానికి అలవాటు పడి యాక్సిడెంట్ రూపంలో మరణించడం జరిగిందని అంటున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం పరంగా ఎక్సైజ్ శాఖ స్పందించి తగిన చొరవ తీసుకుని వైన్ షాప్ ను తరలించాలని అంటున్నారు.

## డ్రగ్స్ పై అవగాహన సదస్సు



**చిట్యాల( ప్రజా జ్యోతి) జూన్ 25ః** డ్రగ్స్ పై అవగాహన సదస్సును బుధవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఎస్ఐ 2, ఈశ్వరయ్య స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ లు విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. బంగారు భవిష్యత్తుకు మత్తు పదార్థాలు హాని తల పెడతాయని అన్నారు. ఖాళీ సమయాల్లో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 గురించి వివరించారు. మత్తు పదార్థాలు విక్రయించిన ఏదైనా సమాచారం తెలిసిన టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారాన్ని అందించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి పోలీస్ కానిస్టేబుల్స్ లాల్ సింగ్ రంజిత్ క్రాంతికుమార్ టీచర్స్ బృందం పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు



**చెన్నారావుపేట జూన్ 25(ప్రజా జ్యోతి)ః**చెన్నారావుపేట మండల కేంద్రంలో నూతన బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ దిలావర్ మహమ్మద్ అబిద్ అలీ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానిస్తూ, బొకే అందజేస్తూ, స్వీటు అందించి,చెన్నారావు పేట మండల పాత్రికేయులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాటోత్ యాకుబ్ నాయక్, తెలంగాణ సమాజం తెలుగు దినపత్రిక,ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు.జాటోత్ అనిల్ నాయక్ పబ్లిక్ న్యూస్,టిడబ్ల్యూజే ఉపాధ్యక్షులు , కలకోటి వీరభద్ర చారి,సీనియర్ పాత్రికేయులు మెట్రో ఉదయం, కూస సుదర్శన్ అక్షర దివిటి, ధరవత్ రమేష్ నాయక్, గొల్లపల్లి, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ,జూన్ 25, ప్రజా జ్యోతిః** బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అందుబాటులో ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలోనిరుపేద కుటుంబలకు చెందిన కందికట్ల కొమురమ్మ , చెట్టే దేవేరాజ్ ఇటీవల మరణించగా, బుధవారం వారి కుటుంబలను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ లను పంపిణీ చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మండల పార్టీ నాయకులు ఎండీ యూసఫ్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దొమ్మటి సుభాష్, పిఎసిఎస్ డైరెక్టర్ చిప్ప శ్రీనివాస్, పార్టీ ముఖ్య నాయకులు పాలేపు శ్రీనివాస్, నాల్లం శంకరయ్య, దొడ్డ సమ్మయ్య, నాల్లం లక్ష్మి నారాయణ, కందికట్ల శ్రీనివాస్, మేర నారాయణ, గాదె హరీష్, బీమని రమేష్, బీమని యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కష్టపడి పనిచేసి బిఆర్ఎస్ జండాలను ఎగురవేయాలి

**- మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి**

**రాయపర్తి జూన్ 25 ప్రజా జ్యోతిః**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ కార్యకర్తలు కష్టపడి పనిచేసే టీఆర్ఎస్ జండాలను గ్రామాల్లో ఎగురవేయాలని మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి అన్నారు. బుధవారం కొత్తూరు గ్రామంలోని బిఆర్ఎస్ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేసే బిఆర్ఎస్ జెండాను ఎగరవేయాలి అని మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి అన్నారు.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలోరాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు.ఈ సన్నాహక సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షులు దొమ్మటి సుభాష్, తాజా మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేయగాఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్ మండల పార్టీ నాయకులు ఎండీ యూసఫ్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్స్థానిక నాయకులు అయిన పిఎసిఎస్ డైరెక్టర్ చిప్ప శ్రీనివాస్, పార్టీ ముఖ్య నాయకులు పాలేపు శ్రీనివాస్, నాల్లం శంకరయ్య, దొడ్డ సమ్మయ్య, నాల్లం లక్ష్మి నారాయణ, కందికట్ల శ్రీనివాస్, మేర నారాయణ, గాదె హరీష్, బీమని రమేష్, బీమని యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపీడీవో జి కిషనుజగన్నాథ పెల్లి గ్రామం కొత్త తండాలో జన జాతి గౌరవ్ రేలో గ్రామ సభ**




**రాయపర్తి జూన్ 25 ప్రజా జ్యోతిః** గ్రామ ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని రాయపర్తి ఎంపీడీవో జి .కిషను అన్నారు.మండలంలోని జగన్నాథ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త తండాలో బుధవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అమలు అవుతున్న పథకాల అమలు మరియు ఇంకా ఎవరైనా లబ్దిదారులు ఉంటే గుర్తింపు కొరకు జన జాతీ గౌరవ్ రెళో గ్రామ సభ నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషన్ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీకు ఉన్న సమస్యలను మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల కొరకు అర్హత ఉంటే అట్టి పథకాల కొరకు ఈ గ్రామ సభలో సంబంధిత శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు.తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ నుండి భూభారతి, కుల ధ్రువీకరణ పత్రాలు, నివాస ధ్రువీకరణ పత్రాలు మరియు రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులు ఏమైనా ఉంటే సంప్రదించాలని అట్టి వారికి వెంటనే అర్హత ఉంటే అందజేయడం జరుగుతుంది తెలిపారు. మిగిలిన అధికారులందరూ వారి యొక్క శాఖ ద్వారా అమలు అవుతున్న పథకాలు మరియు దరఖాస్తు చేసుకునే విధానం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వెటర్నరీ డాక్టర్ శృతి,, పల్లె దవాఖాన డాక్టర్ అనిత , ఏపీఎం కిరణ్ కుమార్, ఏపీ ఓ కుమార్, జగన్నాథపల్లి ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ పద్మావతి, బ్యాంకు మేనేజర్ మరియు సిబ్బంది , సివిల్ సప్లై డిటీ మధుసూదన్ పాల్గొన్నారు. మరియు పంచాయతీ కార్యదర్శులు పద్మనాభ స్వామి కార్తీక్ రెడ్డి విజయేందర్, శాంతిరాజు, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం : ఎమ్మెల్యే కడియం



**స్టేషన్ ఘనపూర్, జూన్ 25 ( ప్రజాజ్యోతి) :-**
స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని గిరిజన హాస్టల్ డార్మీటరీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిలాఫలాకాన్ని ఆవిష్కరించి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ మాట్లాడుతూ గిరిజన హాస్టల్ భవనం పూర్తిగా నిరూపయోగంగా ఉందని నా దృష్టికి వచ్చిన వెంటనే 63లక్షల 50వేల రూపాయలు మంజూరు చేయించి పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయించి ఈ రోజు పునర్ ప్రారంభించుకున్నామని తెలిపారు. అతి త్వరలోనే గిరిజన వసతి గృహాన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రహరీ గోడ, ల్యాండ్ లేవలింగ్ చేయాల్సిన అవసరం ఉందని దీనికి త్వరలోనే ప్రతిపాదనలు పంపి మంజూరు చేయిస్తానని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎక్కడా లేనన్ని గురుకుల పాఠశాలలు ఉన్నాయని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గురుకుల, కస్తూరిభా, మాడల్, ఆశ్రమ పాఠశాలల ప్రిన్సిపాల్స్ తో సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జిలను, కాస్మోటిక్ ఛార్జిలను పెంచిందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు, అధికారులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ఫలితాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధించగలమని పేర్కొన్నారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రం శివునిపల్లి లోని వ్యవసాయ మార్కెట్ నందు 2కోట్ల 12లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆధునిక బిగ్ కవర్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిలాఫలాకాన్ని ఆవిష్కరించి ఆధునిక బిగ్ కవర్ షెడ్డును ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ మైనారిటీ మహిళా పథకం ద్వారా 13మంది క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అలాగే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 87మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 24లక్షల 78వేల 500 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.తదనంతరం ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ ను మరింత అభివృద్ధి చేయాలని మార్కెట్ కమిటీకి, అధికారులకు సూచించారు. మార్కెట్ ఆదాయాన్ని పెంచుకునే ప్రయత్నం చేయాలని అప్పుడే రైతులకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులకు వ్యవసాయ సంబంధిత సేవలను అందుబాటులోకి తీసుకురావాలని విత్తనాలు, ఎరువులు మార్కెట్ ఆవరణలో అందుబాటులో ఉంచాలని, అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం తరపున, నా తరపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తుందని, అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే 1లక్షా 4వేల కోట్లు వ్యవసాయ రంగానికి ఖర్చు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలని, రైతులను రుణ విముక్తులను చేయాలని అనేక రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వెల్లడించారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్, 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల పంట రుణ మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఒకే ఆర్థిక సంవత్సరంలో ఇంత పెద్ద మొత్తంలో రుణ మాఫీ చేయడం రికార్డు అని తెలిపారు. గడిచిన 9రోజులలో సుమారు 60లక్షల మంది రైతులకు 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా పంట పెట్టుబడి సాయన్ని అందించిన ఘనత ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని కొనియాడారు. దింతో పాటు సన్నాలు పండించే రైతులను ప్రోత్సాహించడని క్వింటాకు 500బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. వీటితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల ఉచిత విద్యుత్, రాష్ట్రంలోని పేద కుటుంబాలకు రేషన్ షాప్ ల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. రానున్న రోజులలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటామని, ప్రతిపక్షాల నోరు ముయించే విధంగా చేసి చూపెడుతామని స్పష్టం చేశారు.ఇన్ని రకాల ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు చౌక బారు విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. రైతు రుణ మాఫీ పై బీజేపీ చేస్తున్న విమర్శలు చుస్తే చేతకాని సన్నాసులు మాట్లాడే మాట్లాలాగా అనిపిస్తున్నాయని ఏద్దేవ చేశారు. దేశంలో బీజేపీ అధికారంలో ఉన్న ఒక్క రాష్ట్రంలో రైతు రుణ మాఫీ చేశారా అని ప్రశ్నించారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు అధికారంలోకి రావాలని ఒకరు, అధికారం కోల్పోయమని ఇంకొకరు అసహనంతో ఉన్నారని అన్నారు. తెలంగాణ కేంద్ర మంత్రులు చవటలు, దద్దమ్మలు అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గడిచిన 11ఏళ్లలో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా అదనంగా ఇవ్వలేదని అన్నారు. బీజేపీ పార్టీ తెలంగాణ పై వివక్ష చూపుతోందని, బీజేపీకి తెలంగాణలో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. బిఆర్ ఎస్ 10ఏళ్ళు అధికారాన్ని అడ్డ పెట్టుకొని విచ్చలవిడిగా అవినీతి, అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేద ప్రజల ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వానికి ప్రజలు, రైతులు సంపూర్ణ మద్దతు తెలపాలని, అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, డిటిడివో ప్రేమకళ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎమ్మార్వో, ఎంఈవో, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, ప్రజలు కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఆక్రమణకు గురైన స్మశాన వాటిక స్థలం



**చెన్నారావుపేట జూన్25( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట్ మండల కేంద్రంలో ఎస్ సి కాలనిలో ఉండబడినటువంటి సర్వే నంబర్ (356/174) 3 ఎకరాల పై చిలుకు భూమిని ఆక్రమణ జరిగిన విషయం గూర్చి ఈరోజున సంబధిత ఎమ్మార్వో ని కలిసి దరఖాస్తు ఇవ్వడం జరిగింది . ఎమ్మార్వో దరఖాస్తును స్వీకరించి వారం రోజులలోగా పరిష్కారం చూపుతనని హామీ ఇవ్వడం జరిగింది ఈ విషయంపై స్పందించక పోతే తదుపరి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు బర్ల దేవదాస్ సాధు నర్సింగ రావు ఆకులపెల్లి ఉప్పాలయ్య బొర్ల స్వామి నార్మెట్ట సాంబయ్య సాధు రాజు సింగిరెడ్డి అనిల్ జంగిలి రాజేష్ మధాశి ప్రవీణ్ పాల్గొన్నారు.

## రాయపర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి



**రాయపర్తి,జూన్ 25, ప్రజా జ్యోతి:**
మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించారు.సీసీ కెమెరాలు పని తీరును ఎస్ఐ రాజేందర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ బాధితుల ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి సేవలు అందించాలని అన్నారు. మండలంలో ఏలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలని,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపాలని, శాంతి భద్రతల పరి రక్షనే లక్ష్యంగా పని చేయాలన్నారు. అన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగాఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్ పట్టివేత

**రఘునాథపల్లి, జూన్ 25 ( ప్రజాజ్యోతి):** బుధవారం రోజు ఇబ్రహీంపూర్ శివారులో ఉన్న కమ్మరి వాగు నుండి పతేషాపూర్ గ్రామానికి చెందిన ఉప్పోజు దామోదర్ తండ్రి పేరు మల్లయ్య అనే వ్యక్తి తన యొక్క ట్రాక్టర్ తో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించుచుండగా బత్తిని కట్టమల్లు ఏఎస్ఐ మరియు కానిస్టేబుల్ సాయికుమార్ సురేష్ లు పట్టుకొని పోలీస్ స్టేషన్ తీసుకొని రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. అలాగే ఎవరైనా వ్యక్తులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేసినట్లయితే కేసు నమోదు చేసి సంబంధిత అధికారులకు అప్పగించడం జరుగుతుంది అని . ఎస్సై డి నరేష్ యాదవ్ తెలిపారు.



# ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య - విద్యాశాఖ అధికారి భోజన్న

**స్టేషన్ ఘనపూర్, జూన్ 25 ( ప్రజాజ్యోతి) :-**
మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల రాఘవాపూర్, ప్రాథమికోన్నత పాఠశాల పామూనూర్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల స్టేషన ఘనపూర్ లను బుధవారం జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల పామునూరు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కుమారస్వామి తన ముగ్గురు పిల్లలను తను విద్య నేర్పే ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసినారని తెలుసుకొని వారిని శాలువాతో సత్కరించి,అందరూ ప్రభుత్వ ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. తదనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంని సందర్శించి, విద్యార్థినిలతో నేలపై కూర్చొని మధ్యాహ్నం భోజనాన్ని తీసుకొని విద్యార్థినులకు పాఠశాల మౌలిక వసతులలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల స్టేషన్ ఘనపూర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందంతో సమావేశం నిర్వహించి గురువులంటే తనకి ఎనలేని గౌరవం అని గురువుల వద్ద విద్య నేర్చుకోవడం వల్లనే ఈరోజు నేను ఈ స్థాయిలో ఉన్నానని ఎంత పెద్ద స్థాయిలో ఉన్నాగాని గురువులను



ఏనాడు మర్చిపోనని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో అత్యధిక విద్యార్థుల నమోదును పెంచిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల అందరికీ ధన్యవాదాలు అని విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాలలో ఆటలలో పాటలలో చదువులలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మీసరగండ్ల సంపత్, ప్రధానోపాధ్యాయులు రఘుపతి, రేణుక, రజిత ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఎం అర్పీ సిబ్బంది గిరి, సునీత ,లవన్, జ్యోతి ,శ్రీలత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో వృద్ధురాలు,పశువులు మృతి



**వాజేడు, జూన్ 25, (ప్రజాజ్యోతి):**
విద్యుత్ ఘాతానికి గురై ఓ వృద్ధురాలు, నాలుగు పశువులు మృతి చెందిన సంఘటన వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామానికి చెందిన బండి రాజమ్మ(65) మోతుకులగూడెంలోని తమ సొంత పొలంలో ఉన్నటువంటి చింత చెట్టును నరుకుతున్న క్రమంలో చింతచెట్టు కొమ్మ విరిగి త్రీఫేస్ లైన్ విద్యుత్ తీగలపై పడిపోవడంతో విద్యుత్ తీగ తెగి ప్రక్కనే ఉన్న రాజమ్మ విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. అటుగా వచ్చిన పశువులు కూడా విద్యుత్ షాక్ తో మృతి చెందాయి. ఈ సంఘటన తెలుసుకున్న గ్రామస్తులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ ను నిలిపివేశారు. అదే గ్రామంలోని కొంతమంది పాయం పాపారావు కు చెందిన ఒక దుక్కిటి ఏద్దు, వాసం శ్రీనివాస్ కు



చెందిన దుక్కిటి ఏద్దు, పీర్ల రామస్వామి కి చెందిన ఒక ఆవు, ఒక దూడ మృతి మృతిచెందాయి. వాటి విలువ సుమారుగా లక్ష రూపాయలు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల సమాచారంతో సంఘటన స్థలానికి వాజేడు సెకండ్ ఎస్సై కాంతారావు చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతురాలి భర్త బండి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని ఎస్ఐ తెలిపారు. మృతురాలికి భర్త, కొడుకు, కూతురు, కోడలు, మనమల్లు, మనమరాళ్లు ఉన్నారు. ఈ సంఘటనతో చెరుకూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పాత్రికేయునిపై దాడిని ఖండించిన వాజేడు మండల జర్నలిస్టులు




**వాజేడు, జూన్ 25, (ప్రజాజ్యోతి):**
తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేఖరి చల్లగొండ శ్రీకాంత్ రెడ్డి పై కొంతమంది దుండగులు చేసిన దాడి ఘటనను బుధవారం వాజేడు మండల జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. అనంతరం బీఆర్ఎస్ వాజేడు మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణారెడ్డి ఈ సంఘటనను ఖండిస్తూ జర్నలిస్టులకు మద్దతు తెలుపి విలేకరిపై జరిగిన దాడి దురదృష్టకరమని, అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టులపై రాజకీయ పార్టీ ముసుగులో ఉన్న రౌడీల దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న పాత్రికేయుల పై దాడులను ప్రభుత్వం వెంటనే ఖండించి తగు చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. పాత్రికేయులపై దాడులను నివారించేందుకు ప్రభుత్వపరంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనను ఖండిస్తూ వాజేడు ఎస్సై జక్కుల సతీష్, తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఇమినైజేషన్ వ్యాక్సిన్లతో ఎంతో ఉపయోగం

**- డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్**



**వరంగల్ సిటీ, జూన్ 25(ప్రజాజ్యోతి):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలతో డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ బుధవారం నగరంలోని మండిబజార్ నిజాంపూర్ ఆరోగ్య ఉపకేంద్రములో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాచ్ అప్ ఇమినైజేషన్ సెషన్స్ , స్టాప్ డయేరియా క్యాంపెనియన్ ను పర్యవేక్షించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన క్షయ, పోలియో, కామెర్లు, కంటసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతము, మెదడువాపు, న్యుమోనియా, మీజిల్స్, రూబెల్లా, జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి, అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని వివరించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వచ్చువరకు, వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డలకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేయాలని కోరారు. ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కొరకు వైద్య, ఆరోగ్యశాఖ అందించే వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ ఇప్పించాలని కోరారు. స్టాప్ డయేరియా క్యాంపియన్ ఈనెల 16 నుండి 31 వరకు నిరంతరము జరుగుతుందని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో సాధారణంగా సీజనల్ గా వచ్చే వ్యాధులు తీవ్రమైన నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, రక్త విరోచనాలు, వాంతులు, జ్వరము వ్యాప్తి చెందుతాయి. వీటిని అరికట్టాలంటే వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కలుషితం కాని ఆహారము, నీరు తీసుకోవాలని తెలిపారు. ఎవరికైనా పై వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తల లేదా ఆరోగ్య కార్యకర్తల సంప్రదించి వారి సలహా ప్రకారం ఓఆర్ఎస్ ప్యాకెట్స్, జింక్ టాబ్లెట్స్ లేదా సిరప్ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు శోభారాణి, మసూద్ హాలీ, ఆరోగ్య కార్యకర్త శశికళ, అంగన్వాడి కార్యకర్తలు సుజన, సువర్ణ, ఇందిరా, జ్యోతి, ఆశా కార్యకర్తలు శ్యామల, తేజ మొదలగువారు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య పట్ల నిర్లక్ష్యాన్ని వ్యతిరేకించాలి

**విద్యా పరిరక్షణ కమిటీ**

**పాలకుర్తి జూన్ 25/ ప్రజా జ్యోతి/** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య పట్ల



నిర్లక్ష్య విధానాన్ని వ్యతిరేకించాలని విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా బాధ్యులు ఎండి షరీఫ్, ఇమ్మడి అశోక్, చిదురాల శ్రీనివాస్, శేషగిరిరావు తెలిపారు. హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జూన్ 27న జరిగే ధర్నాలు విజయవంతం చేయాలని బుధవారం విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ధర్నా కరపత్రాన్ని ఆవిష్క రించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య పట్ల నేరపూరిత నిర్లక్ష్యాన్ని వహిస్తూ ప్రైవేటు కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ మేనిఫెస్టోలో విద్యా రంగానికి బడ్జెట్లో 15% నిధులు కేటాయిస్తానని చెప్పి గత రెండు బడ్జెట్లలో 7.6% మించలేదని, బడిబాట ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడంలో విఫలమైందని,పూర్వ ప్రాథమిక విద్యకు ప్రణాళిక లేదని ప్రతి తరగతికి ఒక గది ఒక ఉపాధ్యాయ పోస్ట్ ను కేటాయిస్తూ సరియైన మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు. విద్యాశాఖలో పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయడం లేదని తెలిపారు. హైదరాబాదులో జూన్ 27న జరిగే ధర్నాకు విద్యార్థులు ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ సభ్యులు పోగు వెంకట నరసయ్య ఎం శ్రీనివాస్ , ఎస్ బుచ్చయ్య శ్రీనివాసులు,ఎన్ శ్రీనివాస్ ,ఎస్ విజయేందర్ పి విజయ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లపై దాడి చేయడం హేయామైనా చర్య

## - భౌతిక దాడులు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

## - బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్



**కొత్తగూడ జూన్ 25 ప్రజాజ్యోతి:** మంత్రి సీతక్క నియోజకవర్గ పరిధిలో ని తాడ్వాయి లో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో అక్రమంగా వసూళ్లు చేస్తున్నట్లు ఆధారాలతో వార్తను ప్రచురించిన విలేకరిపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేయడం పిరికిపంద చర్య అని బిఆర్ఎస్ కొత్తగూడ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్ అన్నారు. సమాజం లో బాధ్యతయుతంగా ప్రజలపక్షాన నిరంతరం పని చేస్తున్నా పత్రిక విలేకరులపై భౌతిక దాడులు చేయడం సరైంది కాదని అన్నారు. మంత్రి గా వున్నా సీతక్క ఘటన పై ఎందుకు స్పందించలేదని ఆరోపించారు. దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కొరారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వున్నా జర్నలిజం వ్యవస్థపై బాధ్యతయుతంగా ఉండాలని హితావు పలికారు.

# సమాజ సేవలో రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

## - కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు బంక్ బెడ్స్ పంపిణీ

## - అతిథిలుగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టీజి క్యాబ్ చైర్మన్ మార్నేనీ






**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 24, ప్రజా జ్యోతి:** ఐనవోలు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినులకు బంక్ బెడ్స్ పంపిణీ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి పాల్గొన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా రోటరీ క్లబ్ అనేక స్వచ్ఛంగా కార్యక్రమాలను చేపడుతుందని పోలియో రహిత సమాజం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం రోటరీక్లబ్ కృషి చేస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలను అందిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తూ మంచి పోష్టిక ఆహారం అందిస్తు వారి విద్య ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తుందని అన్నారు.విద్యార్థినులు చదువుల్లో పోటీ పడుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ డీఈవో వాసంతి, కేజీబీవీ ప్రిన్సిపాల్ సునీత, జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ అధ్యక్షులు బాలకోటి రెడ్డి, వరంగల్ రోటరీ క్లబ్ అధ్యక్షులు రాజ గోపాల్ రావు, ఎంఇఓ ఆనందం, రోటరీ క్లబ్ సభ్యులు వేణు గోపాల్, విజయ లక్ష్మీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,పాఠశాల యాజమాన్యం, విద్యార్థినులుపాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటానికి పాలభిషేకం

## హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ లా కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశాలు

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్



**ఎల్కతుర్తి జూన్ 25 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో మోడల్ స్కూల్ కాలేజ్ వద్ద జరిగిన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ సోమవారం నాడు కేబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కళాశాల %డ% లా కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశాలకు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కాలేజీ వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం, ప్రభాకర్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, అనంతరం విద్యార్థులకు స్వీట్ పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, అంబాల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు ఈర భీమ్ రాజ్, యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల, చైతన్య, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మంద, సుమన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు, హింగే శ్రీకాంత్, మండల యూత్ కార్యదర్శి, దాట్ల, శ్రీకాంత్, అంబాలా యువ రాజు,వంగ రవికుమార్,ఈర రాణా ప్రతాప్, గణేష్,నితీన్, మోడల్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరిపై దాడి అనైతికం

## మండల కేంద్రంలో జర్నలిస్టులు నిరసన



**గణపురంప్రజాజ్యోతి జూన్ 25:** ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే పత్రిక విలేకరులపై దాడి చేయడం అనైతికమైన చర్య అని మండల జర్నలిస్టులు, విద్యావంతుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు రాదండి దేవేందర్, బిఆరెస్ సీనియర్ నాయకుడు కుమారస్వామి అన్నారు. తాడ్వాయి మండల ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పై మంగళవారం జరిగిన దాడులు నిరసిస్తూ మండల కేంద్రంలోనీ ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ భారత రాజ్యాంగంలో ఒక భాగమని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే పత్రిక విలేకరులపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సరికాదన్నారు. సమాజ హితం కోసం విలేకరులు స్వేచ్ఛపూరిత వాతావరణంలో పని చేసే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలని కోరారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు యాదగిరి, శ్రీనివాస్, రవి, రామకృష్ణ, కుమార్, కిషోర్, మురళి, వెంకట్, రమేష్, విష్ణు, బాబు, శంకర్, ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాల్ని పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 25:** గణపురం మండలం అప్పయ్యపల్లి గ్రామవాసి దోమల సమ్మయ్య మంగళవారం మరణించగా బుధవారం వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అనంతరం బస్వరాజ్ పల్లి గ్రామ వాసి సెండ్ర రాజయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి వెంట బి ఆర్ఎస్ మండల పార్టీ ప్రెసిడెంట్ మోతె కర్ణాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఐలోని రామచంద్రారెడ్డి మాజీ ఉపసర్పంచ్ పల్లె వేణు సదయ్య పిల్లి రాజయ్య మధు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోదా పరామర్శ.



**పరకాల, జూన్ 25, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెల్లి సదన్ కుమార్ తల్లి వీరమ్మ మంగళవారం మృతిచెందగా బుధవారం రోజు పరకాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు సోద రామకృష్ణ పార్థివదేవానికి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏకురాజు, నాయకులు బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా జంగమ సమాజ కార్యవర్గ సమావేశం

**- శ్రీ సిద్ధాంతి మఠం సదానిరంజన్ అధ్యక్షతన సమావేశం**

**-అధ్యక్షులు గురుమూర్తి గురుదత్త - వర్కింగ్ ప్రెసిడెంట్ కోగిలవాయి మఠం సురేష్ బాబు**





**ఎల్కతుర్తి జూన్ 25 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవాలయం(శివాలయం)నందు శ్రీ విశ్వవాసు నామ సంవత్సరం జేష్ఠ అమావాస్య రోజున హనుమకొండ జిల్లా జంగమ సమాజ సంఘం కార్యవర్గ సమావేశం శ్రీ సిద్ధాంతి మఠం సదానిరంజన్ హనుమకొండ జిల్లా ప్రచార కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా జంగమ సమాజ అధ్యక్షులు గురుమూర్తి గురుదత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోగిలవాయి మఠం సురేష్ బాబు విచ్చేసి సంఘ అభివృద్ధి కోసం ప్రతి ఒక్క సభ్యుడు భాగస్వామ్యం కావాలని జంగమ సమాజ సభ్యులకు అన్ని విధాల సంఘం అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తుందని, సంఘ సభ్యులు అందరూ కూడా సంఘానికి అన్ని విధములుగా సహాయ సహకారములు అందించాలని అలాగే జంగమ సమాజ భవనము నిర్మాణం కోసం భూమి సేకరణ గురించి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ స్థానిక ఎమ్మెల్యే నాగరాజ్ కు వినతిపత్రం ఇచ్చుట గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గురుమూర్తి గురుదత్త, వర్కింగ్ ప్రెసిడెంట్ కోగీలవాయి మఠం సురేష్ ఉపాధ్యక్షులు కీసరి వీరన్న, ప్రధాన కార్యదర్శి గణేష్ , గౌరవ సలహాదారు జి డబ్ల్యూఎంసి 66 వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, సహాయ కోశాధికారి భద్రదేవ, ప్రచార కార్యదర్శి సిద్ధాంతి మఠం సదానిరంజన్ సంగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమం స్వామివారి పూజా కార్యక్రమంతో తీర్థప్రసాద వితరణతో ముగించుకోవడం జరిగింది.

# స్వచ్ఛ భారత్ గ్రామీణలో ఉత్తమ ర్యాంకు సాధించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ కలెక్టరేట్ జూన్ 25 (ప్రజా జ్యోతి):**
స్వచ్ఛభారత్ గ్రామీణ్ లో జిల్లా ఉత్తమమైన ర్యాంక్ సాధించుటకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ గ్రామీణ్ జిల్లాస్థాయి శిక్షణకు కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా హాజరైనారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణ త్రాగునీటి పారిశుధ్య మంత్రిత్వ శాఖ ప్రతి సంవత్సరం గ్రామాల స్వచ్ఛత స్థాయిని అంచనా వేయడానికి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 ద్వారా పారిశుధ్య ప్రమాణాల ఆధారంగా జిల్లాలకు ర్యాంకులను ప్రకటిస్తుందని, ఇందులో నాలుగు అంశాల ఆధారంగా పారిశుధ్య అంశాలను సేకరించి జిల్లాల స్వచ్ఛత స్థాయిని సేవ స్థాయి పురోగతి, గ్రామాల్లో స్వచ్ఛత స్థితి , క్షేత్ర స్థాయిలో పరిశీలన, వ్యర్థ కేంద్రాల నిర్వహణ, పౌరుల అభిప్రాయాల సేకరణ వంటి అంశాలపై స్వతంత్ర ఏజెన్సీ సర్వే చేసి ర్యాంకులను ప్రకటిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆయా అంశాలను సమర్థవంతంగా నిర్వహించుటకు రాష్ట్ర స్థాయిలో ఎస్ బి ఎం కన్సల్టెంట్లకు ఇదివరకే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వారు మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బందికి శిక్షణ కల్పించాలన్నారు. ఒక గ్రామాన్ని ఆయా విభాగాల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ఎంపిక చేసుకొని ఆ గ్రామంలో ఆయా పారామీటర్లు అమలయ్యేలా చర్యలు తీసుకుంటూ వెయ్యి మార్కుల ప్రశ్నావళిని పూరించి సమర్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పరిశుభ్రత పెంపొందించడానికి బహిరంగ మల విసర్జనను నిర్మూలించడానికి అవగాహన కల్పించాలని, ఘన, ద్రవ వ్యర్థాలు సమర్థవంతంగా నిర్వహించే విధానాలు పద్ధతులు గ్రామీణ ప్రజలకు వివరించాలని, ప్రజలు పరి శుభ్రమైన జీవన శైలిని అవలంబించే విధంగా పరిశుభ్రత ప్రాముఖ్యత వివరించాలని, పరిశుభ్రత పాటించడానికి ప్రజల్లో మార్పు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పారిశు ద్ధ్యం, పరిశుభ్రత మెరుగు పడడంతో పాటు జిల్లా ప్రజల ఆరోగ్యం జీవన ప్రమాణాలు మెరుగు పడేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు జిల్లాలో ఇసుక సమస్య లేదని, ములుగు జిల్లాలోని ఎటునాగారం మండలం మానసపల్లి ఇసుక రీచ్ నుండి లబ్ధిదారులు మెట్రిక్ టన్నుకు రవాణా చార్జీలతో కలిపి సుమారు 550 రూపాయలతో పొందవచ్చని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 35 వేల తెల్ల రేషన్ కార్డుల సర్వే పక్షం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి డి ఎం హెచ్ ఓ సాంబశివరావు, జ్ఞానేశ్వర్,, డిడబ్ల్యూఓ రాజమణి, డిపిఓ, డి ఎల్ పి ఓ లు ఎంపీడీవోలు, ఏపీవోలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ కలెక్టరేట్ జూన్ 25 (ప్రజా జ్యోతి):**మత్తు పదార్థాల నివారణే లక్ష్యంగా అధికారులు సమష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ తో కలిసి జిల్లా స్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించి, మాదక ద్రవ్యాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, నషా ముక్త్ భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగిస్తే వాటి వల్ల జీవితం ఏ విదంగా నాశనం అవుతుందనే వీడియోలను పాఠశాల, కళాశాల విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించాలని, ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలలో తప్పని సరిగా తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులను సూచించారు. వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా యువతలో చైతన్యం కల్పించాలని అన్నారు.జిల్లాలోని రైల్వే బస్సు స్టాండ్స్ ప్రాంతాల్లో తరచూ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలను నివారణపై కలెక్టర్ సత్య శారద సమీక్షిస్తూ, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల అమలు, రహదారి భద్రత చర్యలు, డ్రైవర్లకు అవగాహన కల్పించడం, అత్యవసర వైద్య సదుపాయాల ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నగరంలో ప్రధాన రహదారులకు ఇరు వైపులా ఫ్యూట్పాత్ లపై ఆక్రమణలను తొలగించాలని, పదునైన మలుపులో ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు, పోల్స్ ఏర్పాటు చేయాలని, భద్రకాళి జంక్షన్ నుండి ప్రధాన రహదారి నుండి వరంగల్ చౌరస్తా జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ జరిగిందని, విద్యుత్ స్తంభాలు వెంటనే మార్చాలని జిడబ్ల్యూ ఎంసీ, ఎన్ పిడిసిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే గుర్తించిన 33ప్రాంతాల (బ్లాక్ స్పాట్లు) సరి చేయడానికి మరమ్మతు పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి ఈఈను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అధునాతన సాంకేతికతను ఉపయోగించాలని సూచించారు. వాహనాలకు, రహదారులకు క్రమం తప్పకుండా భద్రతా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు రోడ్ల పైన చిన్న చిన్న గుంతలను పూడ్చి , హెచ్చరిక బోర్డ్స్ ఏర్పాటు చేయాలని హైవేలలో స్పీడ్ కంట్రోల్ సీసీ కెమరాలను ఏర్పాటు చేయాలని, హైవేలలో రోడ్లకు ఇరువైపుల బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల్లో జిల్లాలో మరణించిన 24 మంది కుటుంబాలకు భీమా అందేలా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాలు రవాణాపై పెట్రోలింగ్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ లో భాగంగా మాదక ద్రవ్యాల నివారణకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి ట్రాఫిక్ ప్రభాకర్, జెడ్పి సీఈఓ రామి రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డీఈఓ జ్ఞానేశ్వర్, జిడబ్ల్యూ ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డిఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఏసీపీ లు సంబంధిత శాఖల అధికారులు, ఇన్సూరెన్స్ కంపని ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా అమ్మకం దారులు అరెస్ట్.

**30 లీటర్ల గుడుంబా పట్టివేత**



**పరకాల, జూన్ 24, (ప్రజా జ్యోతి):**పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని శాయంపేట మండలం పత్తిపాక, గీసుకొండ మండలం మనుగొండ వద్ద నిర్భహించిన రూట్ వాచ్ లలో పత్తిపాక గ్రామానికి చెందిన బచ్చల ప్రభాకర్ వద్ద నుండి (20) లీటర్లు గుడుంబా ఒక బైక్, సంగెం మండలం నల్లబెల్లికి చెందిన గుగులోత్ మోహన్ వద్ద నుండి (10) లీటర్లు గుడుంబా ఒక బైక్ ను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి అనంతరం వారిని తాహసిల్దార్ వద్ద బైండోవర్ చేయడం జరిగింది. ఈ రూట్ వాచ్ ఎస్సైలు జ్యోతి, సులోచన, సిబ్బంది శ్రీనివాస్, విజయ్ కుమార్, సత్తయ్య, రవీందర్ పాల్గొన్నారు.

# కన్న తల్లిని పట్టించుకోని కన్నకొడుకులు

## గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉంటున్న తల్లి వెల్ది లచ్చమ్మ





**చెన్నారావుపేట జూన్ 25(ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన వెల్ది లచ్చమ్మ వయసు 75, తన ఇద్దరి కుమారులు కొన్ని సంవత్సరాల క్రితం ఎవరికి వారు వేరు వేరు ఇల్లులు కట్టుకున్నారు.తమ ఇల్లు పూర్తయిన తర్వాత తనకు నివాసం కల్పిస్తానని తెలపడంతో ఆ తల్లి వేరొకరి ఇంట్లో కిరాయికి ఉంటూ ఇన్ని రోజులు జీవనం కొనసాగించింది.కొన్ని రోజుల క్రితం కిరాయికి ఉన్నవారు వెళ్ళిపో అనడంతో తనకు నివాసం కల్పించమని కొడుకులను అడగగా ఎవరు స్పందించని పరిస్థితుల్లో ఆ తల్లి దిక్కు తోచని స్థితికి చేరింది.ఈ పరిస్థితుల్లో తను ఎక్కడ ఉండాలో తెలియక గ్రామపంచాయతీ కార్యాలయంలోని వరండాలో ఉంటూ తనకు న్యాయం చేయమని అధికారులను వేడుకుంటుంది.ఆ తల్లి సుమారు నాలుగు రోజుల నుండి గ్రామపంచాయతీ కార్యాలయంలోని నివసిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.ఆ తల్లి ఈ పరిస్థితి ఏ తల్లికి కూడా రావద్దని ఆవేదన వ్యక్తపరిచింది. ఇటీవల కాలంలో సుప్రీంకోర్టులో, హై కోర్టులో ఇలాంటి కేసులు వచ్చిన సందర్భంలో కన్నవారికి దిమ్మ తిరిగేలా తీర్పులు వెల్లడించింది. తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం-2007ను అనుసరించి కన్నవారు తల్లిదండ్రుల సంరక్షణకు సహకరించకపోతే వారసత్వంగా వారికి వచ్చిన ఆస్తిని తిరిగి తల్లిదండ్రులు పొందేటువంటి హక్కు ఉంది. ఒకవేళ స్థానిక పోలీసులు ఇలాంటి చట్టాలపై అవగాహన కల్పిస్తే ప్రతి ఒక్కరూ కన్నవారిని కనీసం ఆస్తుల కోసమైనా సంరక్షిస్తారేమో. ఏది ఏమైనా ఆ తల్లికి న్యాయం చేసేలా అధికారులు చొరవ చూపాలని గ్రామస్తుల వేడుకుంటున్నారు.

# సమన్వయంతో నగర అభివృద్ధి పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యత

**-ఫైళ్ళ కదలికలో వేగం పెంచాలి- అధికారుల్లో జవాబుదారీతనం ఉండాలి**

**- నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ బ్యూరో, జూన్ 25, (ప్రజాజ్యోతి):**
నగరపాలక సంస్థ లోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ నగర సమగ్ర అభివృద్ధి కోసం పనిచేయాలని కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి పమేలా సత్పతి మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. నాళాల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించి వరద నీరు ఎప్పటికప్పుడు వెళ్లిపోయేలా చూడాలని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేసే వారిపై నిఘా ఉంచి జరిమానా విధించాలని సూచించారు. అవసరమైన చోట పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, వాటి నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూడళ్ళలో అభివృద్ధి పనులు, డివైడర్ల నిర్మాణం, మొక్కల పెంపకం, వాటి నిర్వహణ వాటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. నగరంలోని పార్కులు, వాకింగ్ ట్రాక్స్ సమగ్ర నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. అక్కడ పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలు నడిచేందుకు ఏర్పాటుచేసిన ఫుట్ పాత్ లపై ఆక్రమణలు లేకుండా చూడాలని తెలిపారు. కాంట్రాక్టర్లకు షెడ్యూల్ ప్రకారం పారదర్శకంగా చెల్లింపులు జరగాలని అన్నారు.ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుండి హెల్ప్ లైన్ నంబర్లకు వచ్చే సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి విభాగంలో ఫైళ్ల కదలికలో వేగం పెంచాలని, అధికారులు జవాబుదారితనంతో విధులు నిర్వహించాలని అన్నారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కాల పరిమితి ముగిసిన పలు నిర్వహణ పనులకు టెండర్ల ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం మున్సిపల్ కార్యకలాపాలు కొనసాగించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్సులు పొందిన వారు సుమారు 9500 మంది ఉన్నట్లుగా సమాచారం ఉందని, వీరంతా ట్రేడ్ లైసెన్స్ పొందే విధంగా చూడాలని అన్నారు. నగరంలో ఎక్కడా అనధికార హోర్డింగ్ ఉండకూడదని అన్నారు. భవనాల నిర్మాణ సమయంలో మెటీరియల్ రోడ్ల పైన వేయకుండా చూడాలని తెలిపారు. అనుమతి లేకుండా రోడ్లను కటింగ్ చేస్తే జరిమానా విధించాలని అన్నారు. నివాసయోగ్యమైన భవనాలకు అనుమతి పొంది వాణిజ్యపరమైన అవసరాలకు ఉపయోగిస్తే వాటిని కమర్షియల్ గా మార్చాలని అన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు వేణుమాధవ్, ఖాదర్ మొహినుద్దీన్, అసిస్టెంట్ కమిషనర్ సువార్త, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యాదగిరి, సంజీవ్ పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయాలి




**చొప్పదండి, జూన్ 25 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలంలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ హైదరాబాద్ లో నిర్వహించే ధర్నా కరపత్రంను ఆవిష్కరించారు. అనంతరం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ( డి.టి.ఎఫ్. ) రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల జి.పి.ఎఫ్. అమౌంట్, సరెండర్ లీవు బిల్లు, టిఎస్ జి.ఎల్.ఐ., ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ మొదలగు పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇటీవల సర్దుబాటు చేయాలని ఇచ్చిన అసంబద్ధ ఉత్తర్వులను సవరించాలని ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచరు చొప్పున ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా సెక్షన్లను అనుసరించి ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. పాఠశాలల అన్ని స్థాయిల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల,పర్యవేక్షక పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని,డైట్, బి.ఇడి. కళాశాలలో లెక్చరర్ పోస్టులు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని అన్నారు. ఈ డిమాండ్లతో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 27 న ధర్నా కు ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థులు , విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్ కానిగంటి రాజమౌళి మాట్లాడుతూ డి.ఏ.లు ,పి.ఆర్సీ. సుదీర్ఘ కాలం పెండింగ్ లో పెట్టడం సరికాదని అన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెరుగుతున్న జీవన వ్యయాలకనుగుణంగా ఎప్పటికప్పుడు డి.ఏ.లు, వేతన సవరణ ను ఏలాంటి జాప్యం లేకుండా ఇవ్వాలని కోరారు.ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించడం చేయకుండా మండల విద్యాధికారి పోస్టు మంజూరు చేయాలని, సమగ్ర శిక్ష కార్యాలయంలో పనిచేసే సిబ్బందిని, పార్ట్ టైం స్వీపర్ లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.మంత్రుల కమిటీతో జరిపిన చర్చల్లో భాగంగా ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ (ఈ.హెచ్.ఎస్.) పథకాన్ని పరిమితి లేకుండా అన్ని రకాల వ్యాధులకు ఔట్ పేషెంట్ చికిత్సకు కూడా అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి.టి.ఎఫ్. రాష్ట్ర కౌన్సిలర్ సముద్రాల అంజయ్య, చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉత్కం వేణుగోపాల్, జిల్లా కౌన్సిలర్లు మోలుగురి శ్రీకాంత్ , ఎం.డి.షరీఫ్ పాఠశాలప్రధానోపాధ్యాయులు పైడిపల్లి లక్ష్మణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల పై పెయింటింగ్ పోటీలు



**చొప్పదండి, జూన్ 25 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మాధక ద్రవ్యాలకు వ్యతిరేఖంగా పోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల అవగాహనపై పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెయింటింగ్ పోటీలో పాల్గొని ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎస్ఐ నరేష్ రెడ్డి బహుమతులు అందచేసారు. మాధక ద్రవ్యాల వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పద్మాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సాంబరాజు, ఇంచార్జ్ మేడి శంబయ్య,కానిస్టేబులు సృజన్‌కుమార్,అనిల్,ఖలీఫా తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

**రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి**




**రఘునాథపల్లి, జూన్ 25 (ప్రజాజ్యోతి)** యువకులు విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలతో తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని. దురాలవాట్లకు దూరంగా ఉండి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం కోసం ధూమ పానం.మద్యపానం. మాదక ద్రవ్యాలు వాడడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ మత్తుకు దూరంగా ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలు విక్రయించిన వాడిన వెంటనే తమ సమాచారం అందించాలన్నారు సమాజాన్ని రక్షించడంలో యువత ప్రతి ఒక్కరూ భాగస్వాములే ముందుండాలని సూచించారు. ఎవరైనా గంజాయి మరకద్రవ్యాలు అమ్ముతున్నారని సమాచారం తెలిస్తే వెంటనే 112 నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# చాతరాజుపల్లి పాఠశాలలో నాగుపాము కలకలం



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం చాతరాజుపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాగుపాము కలకలం రేపింది. బడిలో పిల్లలతో ఉపాధ్యాయురాలు ఉన్న సమయంలో త్రాచుపాము అనుకోకుండా పాఠశాలలోని తరగతి గది లోకి వచ్చింది. గమనించిన ఉపాధ్యాయురాలు మహేశ్వరి పిల్లలను అప్రమత్తం చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.లేకపోతే విద్యార్థులు పాముకాటుకు గురయ్యేవారు. పాము హఠాత్తుగా పాఠశాలలో ఉన్న బీరువా కిందకు వెళ్ళింది. ఎంత ప్రయత్నించిన అక్కడి నుండి పాము బయటికి రాలేదు. అక్కడే ఉన్న మాజీ ఉప సర్పంచ్ మహ్మద్ అస్లాం రుకియా వెంటనే స్పందించి స్నేక్ క్యాచర్ కు ఫోన్ చేయడం జరిగింది. స్నేక్ క్యాచర్ బీరువాకిందికి చొచ్చిన పామును బయటకు తీసి జనావాసాలు లేని ప్రదేశంలో వదిలిపెట్టడం జరిగింది.దీంతో ఉపాధ్యాయులు విద్యార్థులు ఊపిరిపీల్చుకున్నారు. పాఠశాలకు చుట్టూ కాంపౌండ్ వాల్ లేకపోవడంతో పంట పొలాల నుండి పాము లోపలికి వచ్చినట్లు స్థానికులు తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎన్నికల పండుగ..(మొదటిపేజీ తరువాయి)

గ్రామపంచాయతీల పాలకవర్గాల గడువు 2024, జనవరి 30తో, పరిషత్‌ల పాలకవర్గాల గడువు 2024, జూన్ 5న ముగిశాయి. అప్పటి నుంచి స్థానిక సంస్థల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. మునిసిపాలిటీల పాలకవర్గాల గడువు సైతం ఈ ఏడాది జనవరి 27న ముగియగా, ప్రత్యేకాధికారుల పాలనే కొనసాగుతోంది. మొత్తంగా స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేకపోవడం, ప్రత్యేకాధికారుల పాలన నేపథ్యంలో నిధుల కొరత, పర్యవేక్షణ లోపం, పాతబిల్లుల పెండింగ్ వంటి కారణాలతో స్థానిక సంస్థల్లో పాలన అస్తవ్యస్తంగా మా రింది. పంచాయతీలకు రావల్సిన కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘాల నిధులకు బ్రేక్‌పడడంతో పంచాయతీల నిర్వహణ గాడితప్పింది. అత్యవసరమైన తాగునీటిసరఫరా వంటి పనులకు ప్రత్యేక నిధులు మంజూరవుతున్నా, ఇతర పనులకు సంబంధించిన బిల్లులు భారీగా పేరుకుపోవడంతో నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు తలకుమించిన భారమైంది. పంచాయతీ ట్రాక్టర్ల నిర్వహణ తమవల్ల కాదంటూ ఇటీవల ట్రాక్టర్ల తాళాలను ఎంపీడీవో కార్యాలయాల్లో అప్పగించిన పరిస్థితి ఏర్పడింది.

# ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డిపై దాడి హేయమైన చర్య

**- బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారంలో అనేక అవకతవకలు జరిగాయని ఆంధ్రజ్యోతిలో వార్త రాసినందుకు కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేయడం జరిగిందని, ఇది హేయమైన చర్య అని బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆరోపించారు.ఈమేరకు బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ రెడ్డి మాట్లాడారు. జర్నలిస్టులపై దాడులు చేయడం సిగ్గుమాలిన చర్యగా భావిస్తున్నామని,ఈ దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.మంత్రి సీతక్క గురించి వార్తలు రాస్తావా అంటూ ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ ను కొట్టిన కాంగ్రెస్ నాయకులపై పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ..ప్రజల తరపున ప్రశ్నించే విలేకరులపై దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. అధికారంలో ఉండి ప్రతి పక్షాలను గొంతునొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకులు సమాజంలో జరుగుతున్న లోపాలను వెలికి తీసే జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. మంత్రి సీతక్క నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడడం సిగ్గుచేటని, ప్రశ్నించే జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు ఎంతో స్వేచ్ఛ ఉండేదని, తగిన గుర్తింపు కూడా ఇచ్చారని జర్నలిస్టులను అన్నిరకాల ఆదుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు టౌన్ అధ్యక్షుడు చెన్న విజయ్,మాజీమండల అధ్యక్షుడు గరిగె రఘు,బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు రాసమల్ల సురేందర్, మండల ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు,మాజీ ఎంపిటిసి వాంకుడోత్ రాం దాసు,గాంధర్ల సాంబయ్య, దూడబోయిన శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన కమిటీలు ఎన్నిక

**ఎమ్మార్పీఎస్ మండల కో ఇన్చార్జ్ వశ పాక కుమార్**

**రాయపర్తి జూన్ 25 ప్రజా జ్యోతి** మండలము లోని పేర్క వేడు గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల కో ఇన్చార్జ్ వశ పాక కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి కమిటీ వేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జిల్లా ధర్మయ్య మాదిగ విచ్చేసి మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీ నిర్మాణం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. జులై ఏడో తారీఖున ఎమ్మార్పీఎస్ గద్దెల నిర్మించుకొని జండా ఆవిష్కరణ చేయాలని కోరారు .ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా గారే ప్రవీణ్ కుమార్ మాదిగ ఉపాధ్యక్షులుగా గారే కృష్ణ మాదిగ ప్రధాన కార్యదర్శిగా తాటికాయల మహేందర్ మాదిగ కార్యదర్శిగా వేల్పుల అనిల్ మాదిగ కోశాధికారిగా గారే సంతోష్ మాదిగ సభ్యులుగా నక్క శేఖర్ తాటికయాల పెద్ద మహేందర్



అయిత రాజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎం ఎస్ పి నూతన గ్రామ అధ్యక్షులుగా గార సోమయ్య మాదిగ ఉపాధ్యక్షులుగా గారే నాగయ్య మాదిగ ప్రధాన కార్యదర్శిగా వేల్పుల యాకయ్య మాదిగ కార్యదర్శిగా వేల్పుల స్వామి మాదిగ సహాయ కార్యదర్శిగా బందు రాజు మాదిగ సభ్యులుగా గార బ్రహ్మయ్య మాదిగ తాటికాయల వెంకటయ్య అయిత కొమురయ్య చిన్న గారే రాజు గార సాయిలు వేల్పుల రంగయ్య గార బుచ్చయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణార్థం చండీ హెూమం




**భీమదేవరపల్లి జూన్ 25 (ప్రజా జ్యోతి):** శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ నందు రాష్ట్ర రవాణా శాఖ , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ,రాష్ట్రం సుభిక్షం కోరకు, లోక కళ్యాణార్థం బుధవారం అమావాస్య నందు వీరభద్రుడికి విశేష అభిషేకం , అమ్మవారికి చండీ హెూమం నిర్వహించాలని సంకల్పించడం జరిగింది. ఇట్టి చండీ హెూమం ప్రతినెల అమావాస్య రోజు కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించబడునని వేద పండితులు తెలిపారు.ఈ హెూమం వలన విశేష కార్యసిద్ధి, సకల చరాచర జగత్తు సృష్టికి స్థితి లయకు మూల కారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తున్నది. ఆది తత్వాన్ని నేత్ర మూర్తిగా భావించి ప్రకృతి ఉపాసనే శ్రీవిద్య లలితా పారాయణం ,చండీ పారాయణం అని రెండు రకాలుగా ఆధ్యాత్మికవేత్తలు సూచించడం జరిగినది. పురాణాలలో కెల్లా మార్కండేయ పురాణంలో ఈ చండీ మహత్యాన్ని వర్ణించడం జరిగినది. విజయాలను వరించడంలో బ్రహ్మాది దేవతలు ఆమె వైభవాన్ని కీర్తించే శక్తివంతమైన మంత్రాల కదంబమే చండీ సప్తశతి . వీరభద్రుడికి విశేషంగా అమావాస్య రోజు అభిషేకం గావించి అమ్మవారికి చండీ హెూమాన్ని నిర్వహించాలని సంకల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఆర్థిక సమస్యలు ఆరోగ్య సమస్యలు తొందరగా తొలుగును. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ మాజీ చైర్మన్లు పిడిశెట్టి కనకయ్య, చంద్రశేఖర్ గుప్తా, నాయకులు కొలుగూరి రాజు,కొడకండ్ల సుదర్శన్ రెడ్డి ,డబ్బా శంకర్, గుర్రాల భాస్కర్ రెడ్డి ,పూదరి రవీందర్ ,చింతరాజు, చిదురాల స్వరూప, కాలేరు శ్రవణ్ కుమార్, దాస్తరి కిషోర్, జంగేటి మహేష్, ఎండి షరీఫ్, బొక్కల స్రవంతి, అన్నపూర్ణ, తదితరులతోపాటు కార్యనిర్వాహణాధికారి పి. కిషన్ రావు,ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, శ్రీకాంత్, అర్చకులు జాగర్లపూడి వీరభద్రయ్య, రమేష్,సందీప్,వినయ్ శర్మ, శివకుమార్, శరత్చంద్ర ,శ్రావణ్ , వీరభద్రయ్యశర్మ, తాటికొండ పరమేశ్వర్, జానకిపురం రవి శర్మ, పాల్గొన్నారు.